ఇంటి విక్రయం పేరుతో పూజారికి టోకరా

బంజారాహిల్స్, మే 25 : ఇల్లు విక్రయిస్తానంటూ నమ్మించి పూజారిని మోసగించి డబ్బులు దండుకున్న ఇద్దరు వ్యక్తులపై ఫిలింనగర్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఫిలింనగర్ దైవసన్నిధానంలో 20 ఏళ్లనుంచి పూజారిగా పనిచేస్తున్న పరిమి రవికాంత్ శర్మకు ప్రఫుల్ కుమార్ పరిచయమయ్యాడు. ఆలయానికి తరచూ వచ్చే ప్రఫుల్ కుమార్ ద్వారా మరో వ్యక్తి కాజా నసీరుద్దీన్ ఖాన్ పరిచయమయ్యాడు. తమవద్ద బంజారాహిల్స్ రోడ్ నెం 12లో ఉన్న 350 గజాల ఇల్లు అమ్మకానికి ఉందని రవికాంత్‌శర్మకు చెప్పారు. దీంతో ఇంటిని కొనుగోలు చేయాలని భావించిన రవికుమార్ శర్మ రూ.2.5 కోట్లకు నసీరుద్దీన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. సయ్యద్ నుస్రత్‌కు చెందిన ఈ స్థలానికి తాను జీపీఏ హోల్డర్‌ను అని నమ్మించారు. కాగా నసీరుద్దీన్ మాటలు నమ్మిన రవికుమార్ శర్మ పలు దఫాలుగా రూ.20లక్షలు అడ్వాన్స్‌గా చెల్లించాడు. సదరు స్థలంలో ఉన్న ఇంటిని కూల్చేశారని, మొత్తం క్లియర్ చేసిన తర్వాత సర్వే చేయించి హద్దులు నిర్ధారించిన తర్వాత మిగిలిన డబ్బులు తీసుకుని రిజిస్ట్రేషన్ చేస్తామని నమ్మబలికారు. అయితే నెలలు గడుస్తున్నా సర్వే చేయకపోవడంతో పాటు సరిగా స్పందించకపోవడంతో అనుమానం వచ్చి వాకబు చేయగా సదరు స్థలం యజమాని సయ్యద్ నుస్రత్ చనిపోయిన తర్వాత అతడి భార్య షాహీన్ సుల్తానా, కొడుకు సయ్యద్ ఇమ్రాన్ లీగల్ హెయిర్‌గా ఉన్నారని తేలింది. స్థలంపై నసీరుద్దీన్ ఖాన్‌కు ఎలాంటి హక్కులు లేకపోయినా పలువురు వ్యక్తుల వద్ద నుంచి ఇదే విధంగా జీపీఏ చూపిస్తూ అడ్వాన్స్‌లు తీసుకుని మోసం చేశాడని తేలింది. ఈ మేరకు తాను మోసపోయినట్లు గుర్తించిన పరిమి రవికాంత్‌శర్మ శనివారం ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కాజా నసీరుద్దీన్‌ఖాన్, ప్రఫుల్ కుమార్ అనే వ్యక్తులపై ఐపీసీ 420, 406 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రసాయన ద్రావణం తాగిన చిన్నారి

చికిత్స చేసి కాపాడిన కిమ్స్ వైద్య బృందం

మాదాపూర్, మే 25: ఓ రసాయన ద్రావణం తాగిన చిన్నారిని కొండాపూర్ కిమ్స్ వైద్యులు బతికించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీఐసీయూ అధినేత, డాక్టర్ పరాగ్ డెకాటే కిమ్స్ వైద్య బృందం వివరాలు వెల్లడించారు. ఛత్తీస్‌ఘడ్‌లోని భిలాయ్ ప్రాంతానికి చెందిన ప్రీత్ బత్రా 18 నెలల పాప ప్రమాదవశాత్తు ఓ బాటిల్‌లో ఉన్న రసాయన ద్రావణం మొత్తం తాగడంతో దవాఖానకు తీసుకువచ్చారు. దీంతో చిన్నారి ఊపిరితిత్తులు పాడయ్యాయి. చిన్నారికి ఊపిరి సరిగా అందలేదు. దీంతో రాయ్‌పూర్ దవాఖాన వర్గాలు హైదరాబాద్‌లోని కిమ్స్ దవాఖానను సంప్రదించగా రాయ్‌పూర్‌కు చెందిన విమానంలో చిన్నారిని మెరుగైన వైద్యం నిమిత్తం తీసుకువచ్చారు. చిన్నారికి పరీక్షలు జరిపిన అనంతరం హైడ్రో కార్బన్‌ల వల్ల కెమికల్ న్యూమోనైటిస్ అనే సమస్య తీవ్రంగా వచ్చినట్లు గుర్తించామన్నారు. చిన్నారి శరీరానికి కావలసిన ఆక్సిజన్ అందించడానికి వెంటిలేటర్ సరిపోకపోవడంతో, ఆమె కుడివైపు గుండె కూడా తీవ్రంగా దెబ్బతిన్నది. దీంతో పాపకు ఎక్మో పెట్టి, సాధారణ పరిస్థితికి తీసుకువచ్చే ప్రయత్నం చేశామని కిమ్స్ వైద్య నిపుణులు తెలిపారు. చిన్నారి బరువు కేవలం 10 కిలోలు మాత్రమే ఉన్నందున, ఎక్మోను మెడ వద్ద అమర్చినట్లు పేర్కొన్నారు. 9 రోజుల పాటు వీఏ ఎక్మో మీద పెట్టాక పరిస్థితి మెరుగుపడినట్లు తెలిపారు. పాపను మరో 5 రోజుల పాటు వెంటిలేటర్ మీద ఉంచామని, హైప్లో, లోప్లో ఆక్సిజన్ పెట్టి చికిత్స చేశామన్నారు. 18 రోజుల తరువాత పాప పూర్తిగా కోలుకుందని, ఈ నెల 23న డిశ్చార్జి చేసినట్లు వైద్యులు తెలిపారు.

మా డబ్బులు ఇప్పించండి

నీసీఎస్ ఎదుట ఆందోళన చేస్తున్న సాహితీ ఇన్‌ఫ్రా బాధితులు

సాహితీ దర్యాప్తు మొదటికేనా...!

రోడెక్కిన సాహితీ ఇన్‌ఫ్రా బాధితులు.. నమ్మకం లేక సీసీఎస్ ఎదుట ధర్నా

సిటీబ్యూరో, మే 25 (నమస్తే తెలంగాణ): నత్తనడకన సాగుతున్న సాహితీ ఇన్‌ఫ్రా కేసు దర్యాప్తు మళ్లీ మొదటికి వచ్చిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దర్యాప్తు అధికారులు మారడంతో విచారణలో తీవ్ర జాప్యం జరిగే అవకాశాలు లేకపోలేదని, దీని వల్ల దర్యాప్తు పారదర్శకంగా జరుగుతుందనే నమ్మకం లేదంటూ ఇన్‌ఫ్రా బాధితులు రోడెక్కారు. మొన్నటి వరకు సాహితీ కేసు దర్యాప్తు అధికారిగా ఉన్న సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వర్‌రావు అవినీతి, అక్రమ ఆస్తుల కేసులో అరెస్టు కావడంతో ఇన్‌ఫ్రా కేసు దర్యాప్తు ప్రశ్నార్థకంగా మారిందని బాధితులు వాపోతున్నారు. ఏసీబీకి పట్టుబడిన ఏసీపీ ఉమామహేశ్వర్‌రావు సాహితీ ఇన్‌ఫ్రా కేసు దర్యాప్తులో పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడటం వల్ల తమకు తీరని అన్యాయం జరిగినట్లు కూడా కొందరు బాధితులు ఆరోపిస్తున్నారు. కాగా సాహితీ ఇన్‌ఫ్రా, దాని అనుబంధ సంస్థలపై ఇప్పటివరకు దాదాపు 58 కేసులు నమోదయ్యాయి. వందలాది మంది బాధితులు క్రమంగా బటయకు వస్తూ ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ కేసులో రూ.2 వేల కోట్ల వరకు మోసం జరిగినట్లు అంచనా.

లక్ష్మీనారాయణను అరెస్టు చేయాలి

సాహితీ శర్వాని ఎలైట్ అమీన్ పూర్ బాధితులు శనివారం సీసీఎస్ ముందు ధర్నాకు దిగారు. సాహితీ ఇన్ ఫ్రా డైరెక్టర్ లను అరెస్ట్ చేయాలని, తమకు న్యాయం చేయాలని, నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రీ లాంఛ్ పేరుతో కోట్లు కాజేసి తప్పించుకొని తిరుగుతున్న సాహితీ ఇన్ ఫ్రా ఎండీ లక్ష్మీనారాయణతోపాటు ఇతర డైరెక్టర్ లను వెంటనే అరెస్ట్ చేయాలని, సాహితీ ఇన్ ఫ్రాలో తాము కట్టిన డబ్బు తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు. సాహితీ ఇన్ ఫ్రా ప్రీ లాంఛ్ పేరుతో 2017లో అమీన్ పూర్ లో వెంచర్ వేసి వందలాది మందికి విక్రయించారని తెలిపారు. ఏండ్లు గడుస్తున్నా కేసు దర్యాప్తు కొలిక్కి రావడంలేదని, తమకు న్యాయం జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సాహితీ ఇన్ ఫ్రా డైరెక్టర్ లు నగరం నలుమూలల్లో 10 నుంచి 15 వెంచర్లు వేసి, ప్రీ లాంఛ్ పేరుతో విక్రయాలు జరిపారన్నారు. కొన్ని వెంచర్లలో ఒక్కో ప్లాటును ఇద్దరికి, ముగ్గురికి కూడా రిజిస్ట్రేషన్ లు చేశారని బాధితులు ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో సాహితీ ఇన్ ఫ్రా డైరెక్టర్ లు, ఎండీపై కేసులు నమోదు చేసినా న్యాయం జరగలేదన్నారు. ఈ సందర్భంగా ధర్నా చేస్తున్న బాధితులను సీసీఎస్ డీసీపీ శ్వేత కలిసి మాట్లాడారు. కేసు దర్యాప్తులో ఉందని, కేసు విచారణకు కొత్త అధికారిని నియమిస్తామని తెలిపారు. సాహితీ ఇన్ ఫ్రా పేరున ఉన్న ఆస్తులను గుర్తించే పనిలో ఉన్నామని త్వరలోనే వివరాలను వెల్లడిస్తామన్నారు.

30 మందికి ఫేక్ ఉద్యోగాలు

జీహెచ్ఎంసీ అధికారులతో పరిచయాలంటూ మోసం

నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

ఖైరతాబాద్, మే 25 : జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కార్యాలయం పరిధిలో ఓ ఘరానా మోసం వెలుగు చూసింది. పదో తరగతి కూడా పాస్ కాని ఓవ్యక్తి తనకు జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కార్యాలయంలో ఉన్నతాధికారులందరితో పరిచయముందని ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి డబ్బులు దండుకోవడమే కాదు..ఏకంగా వారికి జాయినింగ్ లెటర్లు ఇచ్చి ఉద్యోగాలు సైతం చేయించాడు. ఉద్యోగం కోసం అతడిని సంప్రదించిన ఓ మహిళ బల్దియాలో ఆరా తీయగా మోసమని తేలింది. దీంతో ఆమె ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. ఖైరతాబాద్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫ్‌నగర్‌కు చెందిన సాయికుమార్ పదో తరగతి ఫెయిల్ అయి ఖాళీగా తిరుగుతున్నాడు. తప్పుడు మార్గంలో డబ్బులు సంపాదించాలన్న ఆలోచనతో జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ కార్యాలయంలో ఉన్నతాధికారులు, కిందిస్థాయి అధికారులతో పాటు సూపర్ వైజర్ రాజశేఖర్‌తో మంచి పరిచయాలు ఉన్నాయని తెలిపాడు. స్వీపర్ పోస్టులు పెట్టిస్తానని 30 మందికి నమ్మబలికాడు. ముందస్తు ఎంట్రీ ఫీజుగా రూ.10వేలు, ఐడీ కార్డు కోసం రూ.15వేలు, జాయినింగ్ పేరిట మరో రూ.15 వేలు ఇలా ఒక్కొక్కరి వద్ద రూ.40వేలు ఆపైన మొత్తం సుమారు రూ.10.5లక్షలు వసూలు చేశాడు. వారికి ఫేక్ ఐడీ కార్డులు ఇవ్వడంతో పాటు ఎన్నికల సమయంలో వారితో రవీంద్రభారతి పరిసర ప్రాంతాల్లో పది రోజుల పాటు డ్యూటీలు సైతం చేయించాడు. కాగా సికింద్రాబాద్ కు చెందిన కళావతి అనే మహిళ సాయికుమార్‌ను సంప్రదించింది. ఆమె వద్ద కూడా డబ్బులు వసూలు చేశాడు. అయితే అతడి ప్రవర్తనపై అనుమానం వచ్చిన సదరు మహిళా ఖైరతాబాద్ జోనల్ కార్యాలయానికి వెళ్లి ఆరా తీయగా మోసమని తేలింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితుడిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

జీహెచ్ఎంసీ అధికారులపై అనుమానం..

నిందితుడు సాయికుమార్ జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కార్యాలయంతో పాటు అధికారుల పేర్లు వాడుకొని ఉద్యోగాలు ఇచ్చి, వారితో జాబ్‌లు చేయిస్తున్నా అధికారులు గుర్తించకపోవడంపై అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికే ఖైరతాబాద్ జోనల్ కార్యాలయం పరిధిలో పలు అక్రమాలు చోటు చేసుకుంటున్నాయన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో 30 మంది ఫేక్ ఉద్యోగులను అధికారులు గుర్తించకపోవడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

గ్యాస్ రీఫిల్లింగ్ ముఠా గుట్టురట్టు

సిటీబ్యూరో, మే 25 (నమస్తే తెలంగాణ): కమర్షియల్ సిలిండర్లలో అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న ముఠా గుట్టును రాచకొండ ఎస్‌వోటీ పోలీసులు రట్టు చేశారు. పహాడీషరీఫ్ ఎస్ఐ కథనం ప్రకారం పాతబస్తీ తలాబ్‌కట్ట ప్రాంతానికి చెందిన షేక్ రెహ్మాన్, బాబుల్‌ఖాన్ ప్రైవేటు ఏజెన్సీల నుంచి తక్కువ ధరకు గ్యాస్‌ను కొనుగోలు చేసి హోటళ్లు, టిఫిన్‌సెంటర్స్ వంటి వ్యాపారులకు విక్రయిస్తుంటారు. ఈ క్రమంలో ఖాళీ సిలిండర్లను ఐస్‌లో, వేడి నీళ్లల్లో పెట్టడంతో సిలిండర్లలో మిగిలిపోయిన దాదాపు రెండు నుంచి మూడు కేజీల వరకు గ్యాస్‌ను ప్రత్యేక పద్ధతిద్వారా సేకరించి తిరిగి గ్యాస్ సిలిండర్లలో నింపి విక్రయిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రమాదకర రీతిలో జనావాసాల మధ్య గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తుండటంపై సమాచారం అందుకున్న మహేశ్వరం ఎస్‌వోటీ పోలీసులు శనివారం జల్‌పల్లిలోని అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రంపై దాడులు జరిపారు. 100గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును పహాడీషరీఫ్ పోలీసులకు అప్పగించారు.

పాత కక్షలతో వ్యక్తిపై దాడి

అల్లాపూర్, మే 25: పాత కక్షలతో వ్యక్తి పై దాడి చేసిన ఘటన అల్లాపూర్ పోలీసు స్టేషన్‌లో పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహ్మద్ ముజమ్మిల్ ముగ్గురు స్నేహితులతో కలిసి శనివారం ఉదయం 4 గంటలకు పర్వత్‌నగర్ జనప్రియానగర్‌లోని ఓ బిర్యాని సెంటర్‌కు వెళ్లాడు. అంతలో ముకేశ్ అనే మరోవ్యక్తి తన ఏడుగురు స్నేహితులతో అక్కడికి వచ్చి మొదట అగ్గిపెట్టె ఇమ్మని, తర్వాత సిగరెట్ ఇమ్మని అడిగాడు. అందుకు ముజమ్మిల్ నిరాకరించగా అందుబాటులో ఉన్న కర్రతో ముజమ్మిల్ తలపై కొట్టాడు. గాయాలైన ముజమ్మిల్‌ను సమీప ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కుత్బుల్లాపూర్,మే25: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...గుండ్లపోచంపల్లి ప్రాంతానికి చెందిన నాగరాజు(20) జొమాటాలో పని చేస్తున్నాడు. శనివారం పనిలో భాగంగా మైసమ్మగూడ నుంచి బహదూర్‌పల్లికి వెళ్లే ప్రధానదారిపై తన ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వెనకాల నుంచి టిప్పర్ వాహనడ్రైవర్ అతివేగంగా దూసుకొచ్చి ముందు వెళ్లే ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో కిందపడిన నాగరాజుకు తీవ్రగాయాలు కాగా స్థానికులు 108 వాహనంలో కొంపల్లిలోని శ్రీకర ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందాడని నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మణికొండలో చైన్ స్నాచింగ్

శేరిలింగంపల్లి, మే 25: వాకింగ్ చేస్తున్న మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును యువకుడు లాక్కొని పారిపోయిన ఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మణికొండ పంచవటికాలనీ రోడ్డు నంబర్ 39లో నివసించే తేజస్వినీ స్థానికంగా ఉండే వాకింగ్ ట్రాక్‌లో శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో వాకింగ్ చేస్తుంది. ట్రాక్ వద్దకు వచ్చిన యువకుడు గొలుసును లాక్కొని ఉడాయించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు. వాకింగ్ ట్రాక్ పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ పుటేజీని పరిశీలిస్తామని పోలీసులు తెలిపారు.

పంజాగుట్టలో హిట్ అండ్ రన్ కేసు

ఖైరతాబాద్, మే 25: నిర్లక్ష్యంగా కారు నడిపి ఒకరి మరణానికి కారకులైన వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. పంజాగుట్ట పోలీసులు తెలిపిన ప్రకారం... ఈ నెల 18న పంజాగుట్టలోని జోయలుక్కాస్ షోరూం ఎదురుగా ఫ్లై ఓవర్ కింద ఉన్న యూటర్న్ వద్ద ఓ కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ ఓ గుర్తు తెలియని వృద్ధుడిపై నుంచి వెళ్లాడు. దీంతో ఆ వృద్ధుడు అక్కడికక్కడే మృతిచెందాడు. విషయాన్ని గమనించి జోయలుక్కాస్‌లో వాలెట్ పార్కింగ్ డ్రైవర్‌గా పనిచేస్తున్న నాగనాథ్ ఆగ్రే పోలీసులకు సమాచారం అందించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు పంజాగుట్టలో హాసిని హాస్టల్‌లో ఉంటూ మెరీడియన్ హోటల్‌లో వాలెట్ పార్కింగ్ డ్రైవర్‌గా పనిచేస్తున్న మహ్మద్ రఫీక్‌గా గుర్తించారు. ఈ మేరకు నిందితుడితో పాటు అతడికి డ్రైవింగ్ లైసెన్స్ లేకున్నా వాలెట్ పార్కింగ్ డ్రైవర్‌గా నియమించిన ఈజెడ్ కంపెనీ నిర్వాహకుడు సిద్ధార్థ్‌ను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ఓఆర్ఆర్‌పై కారు,డీసీఎం ఢీ

మేడ్చల్, మే 25 : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా పలువురికి గాయాలైన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కూకట్‌పల్లికి చెందిన విద్యాసాగర్ తన కారులో భార్య రమాదేవి, కుమారుడు రామ్, తల్లి రమమ్మ, వరంగల్‌కు చెందిన అక్క దీప్తి, అల్లుడు పూజిత్‌రామ్, కోడలు వేదశ్రీలతో కలిసి బీబీనగర్‌కు వెళ్లేందుకు శనివారం ఉదయం బయలుదేరారు. ఓఆర్ఆర్ గుండా వెళ్తున్న సమయంలో మార్గమధ్యలోని మేడ్చల్ సమీపంలోకి చేరుకోగా కారులో ఉన్న అల్లుడు పూజిత్‌రామ్, భార్య రమాదేవి వేదశ్రీలకు వాంతులు కావడంతో కారును ఎడమవైపు ఆపారు. వెనుకనుంచి వేగంగా వచ్చిన డీసీఎం వీరి కారును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో పూజిత్‌రామ్(16) తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న విద్యాసాగర్, కుమారుడు రామ్‌లకు తీవ్ర గాయాలు కాగా, మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

1.760గ్రాముల హాష్ ఆయిల్ పట్టివేత

దుండిగల్, మే 25 : గుట్టుచప్పుడు కాకుండా హాష్ ఆయిల్‌ను విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను సూరారం పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.8,40,000 విలువ చేసే 1.760 గ్రాముల హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్, సుభాశ్‌నగర్ డివిజన్ పరిధిలోని సూరారం, సాయిబాబా నగర్ చౌరస్తా వద్ద శుక్రవారం రాత్రి పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. ముగ్గురు వ్యక్తులు యాక్టివాబైక్‌పై అనుమానాస్పదంగా వస్తుండగా వారిని తనిఖీ చేయగా హాష్ ఆయిల్ ఉన్నట్లు గుర్తించారు. సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలుపగా మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సాక్షుల సమక్షంలో పంచనామా నిర్వహించి హాష్ ఆయిల్‌ను సీజ్ చేశారు. హాష్ ఆయిల్ తరలిస్తున్న గడ్డం ఉదయ్ కిరణ్, బట్టు శ్రవణ్ కుమార్,బుద్ధ రాజ్ యతేశ్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా ఒడిశాలో నుంచి తీసుకువచ్చినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి శనివారం వారిని కోర్టులో హాజరుపర్చారు. మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు వారిని చర్లపల్లి జైల్‌కు తరలించారు.

పిస్టల్ ఫైర్‌లో ఇన్‌స్పెక్టర్ అల్లూరికి కాంస్య పతకం

జూబ్లీహిల్స్, మే 25 : చెక్ రిపబ్లిక్‌లోని ప్లెజెన్‌లో నిర్వహించిన 52 వ గ్రాండ్ ప్రిక్స్ లిబరేషన్ ప్లెజెన్-2024 క్రీడా పోటీల్లో రాచకొండ కమిషనరేట్‌లో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ అల్లూరి ప్రసన్న కుమార్ సత్తా చాటాడు. మే 1 నుంచి ఐదో తేదీ వరకు జరిగిన ఈ పోటీల్లో పాయింట్ 32 ఫ్రీ పిస్టల్ పురుషుల విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి కాంస్య పతకాన్ని అందుకున్న ప్రసన్న కుమార్‌ను రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి శనివారం నేరేడ్‌మెట్‌లోని తన కార్యాలయంలో అభినందించారు.

ఇంటర్ సప్లిమెంటరీలో..

మరొకరి పరీక్ష రాస్తూ..

వెంగళరావునగర్, మే 25 : ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో వేరొకరి పరీక్షను రాస్తూ ఓ యువకుడు దొరికిపోయాడు. ఎస్ఆర్‌నగర్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి కథనం ప్రకారం... యూసుఫ్‌గూడ రహ్మత్ నగర్ కు చెందిన నీలం లోకేశ్ జెప్టోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షకు హాజరుకావలసి ఉండగా లోకేశ్‌కు ఎస్ఆర్ నగర్ లోని శ్రీ సూర్య జూనియర్ కళాశాలలో సెంటర్ కేటాయింటారు. కాగా శుక్రవారం జరిగిన సంస్కృతం పేపర్-2 పరీక్షకు లోకేశ్‌కు బదులు యూసుఫ్‌గూడ సమీపంలోని జవహర్ నగర్ కు చెందిన వరప్రసాద్ పరీక్షకు హాజరయ్యాడు. వరప్రసాద్ పరీక్ష రాస్తుండగా ఇన్విజిలేటర్‌కు అనుమానం రావడంతో హాల్‌టికెట్ ను పరీక్షించగా వేరొకరి పరీక్ష రాస్తున్నట్లు గుర్తించారు. వెంటనే పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సుందర్ షాక్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు ఎస్ఆర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

స్కూటర్‌కు నిప్పు పెట్టిన వ్యక్తి అరెస్టు

ఖైరతాబాద్, మే 25 : పంజాగుట్ట పోలీసు స్టేషన్ ఎదుట స్కూటర్‌కు నిప్పు పెట్టిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 22న పంజాగుట్ట పీఎస్ ఎదురుగా ఉన్న పార్కింగ్ స్థలంలో స్కూటర్ అగ్నికి ఆహుతైంది. ఇదిలా ఉండగా, అదే రోజు లేక్ పోలీసు స్టేషన్ పరిధిలో ఓ గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్రవాహనంపై అనుమానాస్పదంగా వెళ్తుండగా పోలీసులు అతడిని ప్రశ్నించారు. సరైన సమాధానం చెప్పలేదు. దీంతో విచారణ చేపట్టగా పంజాగుట్ట పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న వాహనాన్ని చోరీ చేసుకొని వచ్చినట్లు తేల్చారు. అంతకు ముందే పంజాగుట్ట పోలీసులు సీసీ పుటేజీలను పరిశీలించి నిందితుడిని గుర్తించారు. ఎంఎస్‌మక్తాకు చెందిన మహ్మద్ ఫేరోజ్ ఖాన్ అలియాస్ పవన్ కుమార్‌గా గుర్తించారు. నిందితుడు కొంత కాలంగా మానసిక సమస్యలతో బాధపడుతున్నాడని, అదే కారణంతో పంజాగుట్ట పీఎస్ ఎదుట ద్విచక్రవాహనాన్ని దహనం చేసి, మరో వాహనంతో ఉడాయించాడని పోలీసులు తెలిపారు. నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టగా, అతడి మానసిక స్థితిపై అధ్యయనం చేసేందుకు పోలీసుల పర్యవేక్షణలో ఎర్రగడ్డలోని మానసిక చికిత్సాలయంలో చేర్పించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★మీ ఫోన్ నెంబర్ మీ జీవితాన్ని డిసైడ్ చేస్తుందని మీకు తెలుసా! ప్రశ్న, జ్యోతిష్యము, వాస్తు, సంఖ్యాశాస్త్రము చెప్పబడును. ఇళ్ల ప్లాన్లు వేయబడును. సిద్ధాంతి: శ్రీశైలం, 9133164595, AMBIKA ANIL. NT-339513

★మాపద్ద నవరత్నాలు, పచ్చ, నీలం, పగడం, పుష్యరాగం, ముత్యం, కెంపు మొ॥ జాతిరత్నాలు లభించును. సంప్ర: SLNJ, షాపు నెంబర్: 3-4-444/1, జనరల్ బజార్, Venu Anumala. Ph: 9032701999. NT-334210

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334207

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-334214

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-334110

CHITS

★శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ నందు 5 Lakh to 50 Lakhs చిట్స్ కలవు. ఆన్‌లైన్ సేవలు అందుబాటులో కలవు. సంప్రదించవలసిన Ph No: 9292951392. NT-340449

BUSINESS OFFER

★10 నుండి 15 లక్షల పెట్టుబడితో నెలకు లక్ష ఆదాయం. Prime Locationలో రన్నింగ్ Banquet & Catererలో పార్టనర్ కావాలి. వర్కింగ్/స్లీపింగ్. Ph: 9030172069. NT-334213

INSURANCE ADVISOR

★ Health Insurance Advisor: 1) Without Investment, 2) Training and Support, 3) Additional Income, 4) Financial Freedom, 5) Life Time Income, 6) No Target - No Limit, 7) Part or Full Time. Dont' Disturb Current Job / Business / Study. For more details: 9866430054. NT-334107

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328144

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-327838

TOURS & TRAVELS

★మహదేవ టూర్స్: 07/07 - అమరనాథ్ + నవదేవి యాత్ర; ★20/09 - చార్‌ధామ్ యాత్ర; ★కార్తీకం 06/11 - కాశీ యాత్ర @ 9908844377. NT-334106

PLOT FOR SALE

★300 Sq.yards Plot No. 41, Sy.No's. 523/1 & 2, 523/9, 524, 388/1 & 2 at Opp-DRS International School, Kamala Nagar, Gundlapochampalli (V), Medchal. Cont: Ramesh Goud 8919973446. NT-327717

★VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు